# గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయం



ఇల్లందకుంట: జీపీ భవన ప్రారంభోత్సవంలో శాసన మండలి విప్ పాడికౌశిక్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు

- మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి
- ఇల్లందకుంటలో రూ.47 లక్షలతో నిర్మించిన జీపీ భవనం ప్రారంభం
- రూ.30 లక్షలతో నిర్మించనున్న బీరన్న దేవాలయానికి భూమి పూజ

ఇల్లందకుంట, అక్టోబర్ 4: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తునట్లు శాసన మండలి విప్ పాడికౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో రూ.47 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, రూ. 30 లక్ష్యలతో నిర్మిస్తున్న బీరన్న దేవాలయానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ....వచ్చే అసెంబ్లీ ఎనికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను కోరారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గానికి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తాన్నారు. కార్యక్రమంలో సర్పంచులు శ్రీలత -సురేందర్‌రెడ్డి, మొగిలి, రాజు, వెంకటస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాల కొమురెల్లి, మున్సిపల్ మాజీ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ పావని-వెంకటేశ్, ఎంసీటీసీలు ఎక్కటి సంజీవరెడ్డి, విజయకుమార్, ఓదెలు, ఐలయ్య, ఉప సర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు విక్రమ్‌గౌడ్, రాజబాబు, వేణు, ప్రశాంత్, రవీందర్‌రెడ్డి, దేవేందర్, రమేశ్, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాం స్వరణ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ రావు, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కాంట్రాక్టర్ వీరారెడ్డి, కురుమ కులస్తులు పాల్గొన్నారు.

### కౌశిక్‌రెడ్డి సుడిగాలి పర్యటన

హుజూరాబాద్, అక్టోబర్ 4: మండలి విప్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి బుధవారం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం 9 గంటలకు ఇల్లందకుంటలో రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రసంగించారు.అక్కడే రూ. 15 లక్షలతో బీరన్న గుడి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కురుమకులస్తులతో కలిసి భూమిపూజ చేశారు. 11 గంటలకు హుజూరాబాద్ మండలంలోని కాట్రపల్లిలో రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవంలో పాల్గొని వచ్చే ఎన్నికల్లో తనను నిండు మనస్సుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. 12 గంటలకు పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో యువతకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు, మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు దళితబంధు పథకంలో మంజూరైన టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం సిటీ సెంట్రల్ హాల్‌లో రైస్‌మిల్లర్ల అసోసియేషన్ సమావేశంలో పాల్గొని అసోసియేషన్‌ను ప్రభుత్వం కేటాయించిన 20 గుంటల స్థల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. 3 గంటలకు కరీంనగర్ రోడ్డులో ఆటోనగర్ కార్మికులకు భూ పత్రాలను అందజేశారు. 5 గంటలకు బోర్నపల్లిలోని పశువైద్యశాల వెనక వివిధ కుల సంఘాలు, అసోసియేషన్లకు కేటాయించిన స్థల పత్రాలను పంపిణీ చేశారు. రాత్రి 7 గంటల వరకు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



హుజూరాబాద్: రైస్‌మిల్లర్ల అసోసియేషన్‌కు ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేస్తున్న మండలి విప్ కౌశిక్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంవో పద్మావతి

# పత్తి కొనుగోళ్లకు సీసీఐ సిద్ధం

- రైతులు నాణ్యతా ప్రమాణాలతో కాటన్ తేవాలి
- ప్రభుత్వ నిబంధనలు పాటించాలి
- జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి
- జమ్మికుంట మార్కెట్ యార్డులో సమీక్షా సమావేశం

జమ్మికుంట, అక్టోబర్ 4: జమ్మికుంట కాటన్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)సిద్ధంగా ఉందని జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి తెలిపారు. ప్రభుత్వం పత్తికి కనీస మద్దతు ధర రూ.7020 ప్రకటించిందని, బహిరంగ మార్కెట్లో ఎమ్మెస్పీ తగ్గినప్పుడు సీసీఐ నోటిఫై చేసిన జిన్నింగ్ మిల్లులు, యార్డులో కొంటుందని పేర్కొన్నారు. బుధవారం డీఎంవో కాటన్ మార్కెట్ యార్డును సందర్శించి, కొనుగోళ్లను పరిశీలించారు. అనంతరం కార్యదర్శి జీ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో మూడు మండలాలకు చెందిన ఏవోలు, ఏఈవోలు, సీసీఐ సెంటర్ ఇన్‌చార్జి, ఖరీదు వ్యాపారులు, అడ్తిదారులతో కాటన్ కొనుగోళ్లపై సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. రైతులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ.. నాణ్యతా ప్రమాణాలతో కాటన్ మార్కెట్‌కు పత్తిని తీసుకురావాలని సూచించారు. 2023-24 వానకాలం సీజన్‌లో పత్తి పండించిన రైతులు ఆధార్ ప్రమాణీకరణ చేసుకోవాలని, బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ లింక్ ఉండాలని చెప్పారు. ఆధార్‌తో అనుసంధానం చేసుకోని పత్తిని సీసీఐ కొనుగోలు చేయదని స్పష్టం చేశారు. కొద్ది రోజులుగా మార్కెట్‌కు కొత్త పత్తి వస్తున్నదని, క్వింటాల్‌కు రూ.7వేలతో వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. కాటన్‌లో 8 శాతం నుంచి 12 శాతం తేమ మాత్రమే ఉండాలని, అంతకు మించి తేమ ఉన్న పత్తిని సీసీఐ కొనుగోలు చేయదని పేర్కొన్నారు. పత్తిని కొనుగోలు చేస్తున్న సమయంలో మిల్లర్లు ఇబ్బందులు పెడితే సహించేది లేదని, ఫిర్యాదులొస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి అవగాహన కల్పించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో మార్కెట్ కార్యదర్శి, గ్రేడ్-2 అధికారి రాజా, సూపర్‌వైజర్ యాకయ్య, సీసీఐ ఇన్‌చార్జి చంద్రశేఖర్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక ఏవోలు గోవర్ధన్‌రెడ్డి, రజిత, గణేశ్, వ్యాపారులు నారాయణ, రవీందర్, ప్రకాశ్, శ్యాం, రమేశ్, అడ్తిదారుల సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

తెలంగాణచౌక్, అక్టోబర్ 4: హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 8 న నిర్వహించనున్న ముదిరాజ్ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మత్స్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మంద నగేశ్ ముదిరాజ్ పిలుపు నిచ్చారు. నగరంలోని ప్రెస్ భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.5 లక్షల మంది ముదిరాజ్ కులస్తులతో నిర్వహిస్తున్న భారీ సభకు ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ముదిరాజ్‌లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభకు కాసాని జ్ఞానేశ్వర్, బండప్రకాశ్, రానున్నారని తెలిపారు. 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న అడిషనల్ కలెక్టర్

## పతక విజేతలకు అభినందన

కొత్తపల్లి, అక్టోబర్ 4 : ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. పెద్దపల్లి పట్టణ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ముక్కెర సమిత 80 మీటర్ల హర్డిల్స్ పరుగు పందెంలో పోటీల్లో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించగా అదే పాఠశాలకు చెందిన తాజ్‌బేగ్ హామర్ నాలుగో స్థానంలో నిలిచాడు. వీరిని బుధవారం అడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ జల్ద అరుణశ్రీ, డీఈవో మాధవి, ఎంఈవో, హెచ్‌ఎంలు తదితరులు అభినందించారు.

# ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

సైదాపూర్, అక్టోబర్ 4: మండలకేంద్రంలో గురువారం బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవంతో పాటు మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి హాజరవుతున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, సింగిల్‌విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కొండ గణేశ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ రావుల రవీందర్‌రెడ్డి కోరారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే సతీశ్ కుమార్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించి, కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తారని తెలిపారు. వెంకటేశ్వర్లపల్లిలో మార్కెట్ ఆఫీస్ ప్రారంభం, రాయికల్ తండాలో గ్రామపంచాయతీ భవనం, ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తారన్నారు. వెంకటేశ్వర్లపల్లి, రాయికల్ తండాల్లో బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు ఆవునూరి పాపయ్య, గాజర్ల సదానందం, ఏనుగుల ఐలయ్య, బత్తుల కొమురయ్య, అబ్బిడి పద్మారవీందర్‌రెడ్డి, బొడిగ పద్మజాకొమురయ్య, మ్యాకల శిరీషాముకుందరెడ్డి, పైడిమల్ల సుశీలాతిరుపతిగౌడ్, తొంట కాంతమ్మ, కందుల విజయానారాయణరెడ్డి, బర్మావత్ అక్షయాశ్రీనివాస్‌నాయక్, చింత లతాకుమారస్వామి, ఎంపీటీసీ ఏరుకొండ ఇందిరాసుధీర్‌గౌడ్, బద్దిపడిగ అనితారవీందర్‌రెడ్డి, ప్యాక్స్‌డైరక్టర్లు బొమ్మగాని రాజు, చాడ ప్రకాశ్‌రెడ్డి, ఓలాద్రి మహిపాల్‌రెడ్డి, దిశ కమిటీ సభ్యులు బర్మావత్ శ్రీనివాస్‌నాయక్, ఓరుగంటి దేవేంద్ర, ఉప సర్పంచ్ కొత్త మధుసూదన్‌రెడ్డి, నాయకులు ముత్యాల వీరారెడ్డి, రాయిశెట్టి చంద్రయ్య, గోపగోని నవీన్, పూసాల అశోక్, బత్తుల లక్ష్మీనారాయణ, తొంట రజినీకాంత్, కొత్త సూర్యప్రకాశ్‌రెడ్డి, దోకిడి తిరుపతి, అశోక్‌రెడ్డి, కుమారస్వామి తదితరులు ఉన్నారు.



హెచ్‌ఎంను సన్మానిస్తున్న సర్పంచ్ తదితరులు

## అంకితభావంతో పనిచేయాలి

సైదాపూర్, సెప్టెంబర్ 4: ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని సర్పంచ్ బత్తుల కొమురయ్య పేర్కొన్నారు. మండలంలోని పెర్కపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బదిలీపై వచ్చిన హెచ్‌ఎం దొంతి శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పెర్కపల్లి పాఠశాలను నంబర్‌వన్ స్థానానికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.